మత్తు పదార్థాల రవాణాపై నిఘా పెట్టాలి

మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్, ఆగస్టు 13 (నమస్తే తెలంగాణ) : మత్తు పదార్థాల రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని వీడియో సమావేశ మందిరంలో మంగళవారం మత్తు పదార్థాల రవాణాను అరికట్టాలని జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గంజాయి సాగు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమీక్షలో ఎస్పీ ఉదయ్‌కుమార్ రెడ్డి, జడ్పీ సీఈవో ఎల్లయ్య, డీఈవో రాధా కిషన్, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు, ఎక్సైజ్ అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సేఫ్టీ కమిటీ అధికారులతో..

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలోని వీడియో సమావేశ మందిరంలో మంగళవారం రోడ్డు సేఫ్టీ కమిటీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ, రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల తనిఖీ

కౌడిపల్లి, ఆగస్టు 13 : మండల పరిధిలోని తునికి గురుకుల పాఠశాలను మంగళవారం కలెక్టర్ రాహుల్‌రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులు పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఉన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను పరిష్కరించాలి

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

మెదక్, ఆగస్టు 13 (నమస్తే తెలంగాణ) : జిల్లాలో వివిధ పోలీస్‌స్టేషన్లలో నమోదైన ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక కేసులను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ సైన్యం మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి శశికళ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్‌స్టేసన్‌లో నమోదైన కేసులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవోలు, పోలీస్ అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

చిలిపిచెడ్‌లో ధర్నా చేస్తున్న విద్యార్థులు

రోడ్డెక్కిన విద్యార్థులు

చిలిపిచెడ్, ఆగస్టు 13 : ఎక్స్‌ప్రెస్ బస్సులు వద్దు.. పల్లె వెలుగు బస్సు ముద్దు అంటూ మండల కేంద్రమైన చిలిపిచెడ్‌లో నర్సాపూర్–జోగిపేట ప్రధాన రోడ్డుపై విద్యార్థులు నినాదాలతో ధర్నా చేశారు. చిలిపిచెడ్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడంతో మండలంలోని ఫైజాబాద్, సోమక్కపేట, చండూర్, గౌతాపూర్, గిరిజన తండాల పల్లెటూరు విద్యార్థులు ఇంటర్, డిగ్రీ చదువుల కోసం సంగారెడ్డి జిల్లా జోగిపేట పట్టణానికి పల్లె వెలుగు బస్సుల్లో వెళ్తుంటారు. ప్రతి రోజు ఉదయం విద్యార్థులు కళాశాలకు వెళ్లే సమయంలో ఎక్స్‌ప్రెస్ బస్సులు నడుపుతున్నారు. ఆయా స్టేజీల వద్ద ఎక్స్‌ప్రెస్‌లు ఆపడం లేదంటూ విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పల్లె వెలుగు బస్సులను నడపాలని నినాదాలు చేశారు. ఏఎస్సై మిస్బోద్దీన్ ఘటనా స్థలానికి చేరుకొని బస్సు డిపో అధికారులతో మాట్లాడి ధర్నాను విరమింపజేశారు.

18నుంచి సర్వాయి పాపన్న జయంతి

చేగుంట, ఆగస్టు 13 : సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా ఈ నెల 18 నుంచి 25 వరకు పట్టణంతో పాటు గ్రామాల్లో వారోత్సవాలను జరుపుకోవాలని మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొండపురం బాల్‌రాజుగౌడ్, కార్యదర్శి బుచ్చంగారి కిషన్‌గౌడ్ తెలిపారు. మంగళవారం చేగుంటలో వారు మాట్లాడారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చేసిన సేవలను ప్రజలకు వివరించాలని కోరారు.

ఫర్టిలైజర్ షాపులో స్టాక్ బోర్డు తప్పనిసరి

చిలిపిచెడ్, ఆగస్టు 13 : ఫర్టిలైజర్ షాపులో స్టాక్ బోర్డు తప్పనిసరిగా ఉండాలని మండల వ్యవసాయ శాఖ అధికారి బాల్‌రెడ్డి సూచించారు. మంగళవారం మండల పరిధిలోని సోమక్కపేట పీఏసీఎస్ ఫర్టిలైజర్ షాపులో యూరియా బస్తాలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులు ఎరువులు, పురుగు మందులు కొనుగోలు సమయంలో తప్పనిసరిగా రసీదు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఏఈవో భూపాల్, రమ్య, పీఏసీఎస్ సిబ్బంది, రైతులు ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

చిలిపిచెడ్, ఆగస్టు 13 : వర్షాకాలంలో ప్రజలు సీజనల్ వ్యాధులపై జాగ్రత్తంగా ఉండాలని, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో ఆనంద్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని బండపోతుగల్ గ్రామంలో గ్రామ కార్యదర్శి ఆనంద్‌తో కలిసి ఎంపీడీవో పారిశుధ్య పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శులు, కార్మికులు పాల్గొన్నారు.

విద్యుత్ ఏడీఈకి సన్మానం

రామాయంపేట, ఆగస్టు 13: రామాయంపేట విద్యుత్ సబ్‌డివిజన్ ఏడీఈగా ఆదయ్య బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మంగళవారం ఏడీఈని సన్మానించారు. కార్యక్రమంలో తూప్రాన్ సబ్‌డివిజన్ ఎస్సీ, ఎస్టీ విద్యుత్ అసోషియేషన్ రీజినల్ అధ్యక్షుడు పంబల్ల శ్రీనువాస్, ఆఫీస్ బేరర్ సుమంత్, మద్దూరి కిష్టయ్య, మడూరి రాజయ్య, రమేష్, బాలు ఇతర సిబ్బంది ఘనంగా శాలువాతో సన్మానించారు.

ఎస్టీయూ సభ్యత్వ నమోదు

మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 13: స్థానిక కేజీబీవీలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు రాజగోపాల్‌గౌడ్ సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు భూపతిగౌడ్, శ్రీనివాస్, సత్యనారాయణ, దిలీప్, అరుణ్, రత్నాకర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల వలయంలో గురుకులం

- చేగుంటలో విద్యాలయం మీది నుంచి హైటెన్షన్ వైర్లు
- భయం గుప్పిట్లో విద్యార్థినులు

చేగుంటలోని బాలికల పాఠశాల

రామాయంపేట, ఆగస్టు 13 : చేగుంటలోని బాలికల రెసిడెన్సియల్ పాఠశాలలో సమస్యలు తిష్టవేశాయి. గురుకులంలో సరైన వసతులు లేక విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారు. విద్యాలయం పైనుంచి హైటెన్షన్ వైర్లు వెళ్లడంతో బాలికలు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఈ వైర్ల కింద నడిచేందుకు విద్యార్థినులు, టీచర్లు భయపడుతున్నారు. వర్షాకాలంలో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోని ఆందోళనకు గురవుతున్నారు. గురుకులం చుట్టూ పిచ్చిమొక్కలు మొలిచాయి. పారిశుధ్య చర్యలు చేపట్టకపోవడంతో తీవ్ర దుర్వాసన వెదజల్లుతుండడంతో బాలికలు ఇబ్బంది పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్వచ్ఛదనం, పచ్చదనం ఏర్పాటు చేసినా ఈ గురుకులంలో ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదు. ఈ నెల 5 నుంచి 9వరకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం చేపట్టింది. ఆ నాలుగు రోజుల్లో సంబంధిత అధికారులు ఇక్కడి సమస్యలపై దృష్టి సారించకపోవడం గమనార్హం. సీజనల్ వ్యాధులు వస్తే బాధ్యులు ఎవరంటూ ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

విద్యుత్ హైటెన్షన్ వైర్లపై ఫిర్యాదు చేశాం

ప్రతిరోజు తాము విద్యుత్ హైటెన్షన్ వైర్ల కింది నుంచే గురుకుల విద్యాలయానికి వెళ్తాం. ఈ విషయమై విద్యుత్ అధికారులకు పలు మార్లు ఫిర్యాదు చేశాం. ఎవరూ ఈ సమస్యను పరిష్కరించడం లేదు. విద్యార్థినులు ప్రమాదానికి గురికాకుండా హైటెన్షన్ వైర్లను తీసివేయాలి. విద్యాలయం ఎదుట ఉన్న చెత్తను తొలగించేందుకు పారిశుధ్య సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. - సుమతి, ప్రిన్సిపాల్, బాలికల రెసిడెన్సియల్ పాఠశాల, చేగుంట

పోరాటాలతోనే దేశానికి స్వాతంత్ర్యం

నర్సాపూర్ డిగ్రీ కాలేజీలో మాట్లాడుతున్న కోదండరాం

శివ్వంపేట, ఆగస్టు 12 : ఎన్నో త్యాగాలు, దశాబ్దాల పోరాటాలతోనే మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. మంగళవారం నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కృషి విజ్ఞాన్ గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో క్విట్ ఇండియా సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన కోదండరాం హాజరై ప్రసంగించారు. బ్రిటీషర్లను తరిమికొట్టేందుకు క్విట్ ఇండియా పేరుతో ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధులు పోరాటాలు చేసి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టారన్నారు. స్వాతంత్ర్య సమరయోధులను నేటి యువత సదా స్మరించుకోవాలని కోరారు. కార్యక్రమం ఏర్పాటు చేసిన కృషి విజ్ఞాన్ గ్రామీణాభివృద్ధి సంస్థ అధ్యక్షుడు లక్ష్మీకాంతరావును ఆయన అభినందించారు. అనంతరం వ్యాసరచన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ దామోదర్, రిటైర్డ్ ఎస్పీ మల్లారెడ్డి, సీనియర్ నాయకులు రవీందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌గుప్తా, మాజీ ఎంపీపీలు శ్రీనివాస్‌గౌడ్, నరేందర్‌రెడ్డి, సుదర్శన్‌గౌడ్, నవీన్‌గుప్తా, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

గొల్పర్తి గ్రామాన్ని పంచాయతీగా మార్చండి

జేసీకి వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

రామాయంపేట, ఆగస్టు 13 : రామాయంపేట మున్సిపాలిటీలో విలీనమైన గొల్పర్తి గ్రామాన్ని పంచాయతీగా మార్చాలని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు మంగళవారం జాయింట్ కలెక్టర్, తహసీల్దార్‌కు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 20 ఏండ్లుగా ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఇంటి పన్నులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ నుంచి వేరు చేసి పంచాయతీగా మార్చాలని కోరారు.

జల్సాలకు అలవాటు పడి బైక్‌ల దొంగతనం

చేగుంట, ఆగస్టు 13 : జల్సాలకు అలవాటు పడి బైక్‌లను అపహరిస్తున్న నిందితుడిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించామని ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. మాసాయిపేట శివారులోని జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేస్తుండగా గ్రామానికి చెందిన బుడగజంగం మోతి జనార్దన్ బైకుపై వెళ్తుండగా పట్టుకొని విచారించగా జల్సాలకు అలవాటు పడి బైకులు దొంగతనం చేస్తున్నట్లు ఒప్పుకున్నాడు. నిందితుడి స్నేహితులు రేపల్లి లక్ష్మణ్, చింతల జగన్ కల్లు, మద్యానికి బానిసై బైకులను ఎత్తుకెళ్లి వాటిని విక్రయించగా వచ్చిన సొమ్ముతో జల్సాలు చేసేవారు. నిందితుడి వద్ద నుంచి 15 బైకులను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. వీటి విలువ రూ.5లక్షల వరకు ఉంటుందని తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించామని తెలిపారు. మిగతా నిందితులను త్వరలో పట్టుకుంటామన్నారు. కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి, రామాయంపేట సీఐ వెంకట్‌రాజ్‌గౌడ్, చేగుంట ఎస్సై ఆర్ బాల్‌రాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నేరస్తుడికి జీవితఖైదు

పెద్దశంకరంపేట, ఆగస్టు 13 : ఓ మహిళ హత్య కేసులో నేరస్తుడికి జీవిత ఖైదు విధిస్తూ జడ్జి తీర్పునిచ్చారని ఎస్పీ ఉదయ్‌కుమార్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని శివాయపల్లికి చెందిన ఎంబరి సంగమేశ్‌కు ముగ్గురు అక్కాచెల్లెళ్లు. మూడో చెల్లి పెండ్లి 2005లో చేశారు. నాలుగేండ్ల క్రితం ఆమె భర్తతో మనస్పర్థలు రావడంతో విడిపోయింది. ఆమె మానసిక పరిస్థితి సరిగా లేక అడుక్కుంటూ జీవనం సాగించేదని తెలిపారు. 2022 జూన్ 21న ఆమెను గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి పాతి పెట్టారు. ఈ ఘటనపై మృతురాలి అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ మేరకు నిందితుడిని కోర్టులో హాజరు పర్చగా ప్రధాన సెషన్ జడ్జి లక్ష్మీశారద సాక్ష్యాలను పరిశీలించి రూ. 80వేల జరిమానాతో పాటు జీవితఖైదు విధిస్తూ తీర్పు ఇచ్చారని తెలిపారు.

విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన చేయాలి

ల్యాప్‌టాప్ అందజేస్తున్న మాజీ జడ్పీటీసీ మహేశ్‌గుప్తా

శివ్వంపేట, ఆగస్టు 13 : విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన చేయాలని మాజీ జడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా తెలిపారు. మండల పరిధిలోని పాంబండలో ఉన్న జడ్పీ ప్రభుత్వ పాఠశాలకు మంగళవారం యన రూ.36వేల సొంత ఖర్చులతో నూతన ల్యాప్‌టాప్‌ను అందజేశారు. అనంతరం పాఠశాల హెచ్ఎం మోహన్‌రావుతో పాటు ఉపాధ్యాయులు మాజీ జడ్పీటీసీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్, సీనియర్ నాయకులు తూము కృష్ణారావు, నవీన్‌గౌడ్, గోపాల్, కృష్ణ, యాదగిరి, నర్సింహులు, భాస్కర్, ఉపాధ్యాయులు వామనశర్మ, శ్రీధర్‌రావు, వేణు, గోపాల్, చెన్న, జగదీశ్ ఉన్నారు.

పద్మశాలీలకు పత్యేక ప్యాకేజీ కోసం పోరాడుదాం

రామాయంపేట, ఆగస్టు 13 : పద్మశాలీలకు పత్యేక ప్యాకేజీ కోసం అందరం కలిసి పోరాడుదామమని సంఘం రాష్ట్ర కన్వీనర్ బూర మల్లేశం అన్నారు. మంగళవారం నందిగామలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మాట్లాడారు. ఈ నెల 18న జరిగే ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. అనంతరం రామాయంపేట భక్త మార్కండేయ ఆలయంలో సంఘం అధ్యక్షుడు మద్దెల రమేశ్ నేతృత్వంలో సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు భద్రయ్య, బీ.రాజేశం, కే.రా జేశం, శ్రీపాల్, ప్రభాకర్, లక్ష్మణ్, సుధాకర్, యాదగిరి, రాజయ్య, తిర్మల్, లక్ష్మీనారాయణ, తిరుపతి, విజయ్, డి.లక్ష్మణ్, బాలానందం, వెంకటి, శ్రీకాంత్, శ్రీనావాస్, నర్సింహులు, దుర్గేశ్ పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

కరుణాకర్‌రెడ్డి (ఫైల్)

శివ్వంపేట, ఆగస్టు 13 : కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన నర్సాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై లింగం తెలిపిన వివరాలు.. నర్సాపూర్‌కు చెందిన అంతిరెడ్డిగారి కరుణాకర్‌రెడ్డి (46) వ్యాపారం చేస్తున్నాడు. కొన్ని రోజుల నుంచి భార్యతో గొడవలు జరుగుతున్నాయి. ఈ నెల 12న మళ్లీ గొడవ జరిగింది. దీంతో మనస్తాపం చెందిన కరుణాకర్‌రెడ్డి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకొన్నాడు. మృ తుడి భార్య అంతిరెడ్డిగారి అంజలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై లింగం తెలిపారు.

ప్రముఖుల సంతాపం

ప్రముఖ వ్యాపారంతో పాటు ఎన్6 చానల్ స్థాపించి మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించిన అంతిరెడ్డిగారి కరుణాకర్ రెడ్డి ఆకస్మిక మృతితో పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. వారిలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, వైస్‌చైర్మన్ నయీమొద్దీన్, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్ సునీతాబాల్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సత్యంగౌడ్, సూరారం నర్సింహులు, బోగ శేఖర్, పంబళ్ల భిక్షపతి, రింగుల ప్రసాద్ ఉన్నారు.

మానవ మనుగడకు చెట్లే ఆధారం

చిన్నశంకరంపేట, ఆగస్టు 13 : మానవ మనుగడకు వృక్షాలే ఆధారమని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ తెలిపారు. మంగళశారం ఆన దర్పల్లి జడ్పీ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం ఆయన మొక్కలు నాటారు. అంతకుముందు సూరారం గ్రామానికి చెందిన కుమ్మరి నిఖిల్, ఫసియొద్దీన్ కమలమ్మలు మృతి చెందగా బాధిత కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ గంగానరేందర్ పార్టీ మండలాధ్యక్షుడు సాన సత్యనారాయణ నాయకులు రాజిరెడ్డి, ప్రభాకర్ రాజశేఖర్‌రెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

సాత్విక్ కుటుంబాన్ని ఆదుకుంటా..

మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 13 : ఇటీవల కారు ప్రమాదంలో మృతి చెందిన సాత్విక్ కుటుంబాన్ని ఆదుకుంటానని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. మంగళవారం సాత్విక్ ఇంటికెళ్లి తల్లిదండ్రులను ఓదార్చారు. ఇందిరమ్మ పథకం ఇంటిని మంజూరు చేయిస్తానన్నారు. అనంతరం గాంధీనగర్‌లోని టేకి దుర్గమ్మకు చెందిన పూరి గుడిసె విద్యుత్తు సర్క్యూట్‌తో ప్రమాదవశాత్తు దగ్ధం కావడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులు, కౌన్సిలర్లు లింగం, సమి, నాయకులు అశోక్ రితీష్, గంగాధర్ ఉన్నారు.

విద్యార్థులకు దాత చేయూత

మెదక్ రూరల్, ఆగస్టు13 : దాత శ్రీనివాస్ చౌదరి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కలర్ స్పోర్ట్స్ యూనిఫామ్స్, ఐడీ కార్డులు పంపిణీ చేయడం అభినందనీయమని డీఈవో రాధా కిషన్ పేర్కొన్నారు. మంగళవారం మెదక్ మండల పరిధిలోని మాచవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సిద్ధార్థ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ శ్రీనివాస్ చౌదరి అధ్వర్యంలో డీఈవో విద్యార్థులకు యూనిఫామ్స్, ఐడీ కార్డులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో నీలకంఠం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో నీట మునిగి వ్యక్తి మృతి

మహ్మద్ (ఫైల్)

పెద్దశంకరంపేట, ఆగస్టు 13 : మద్యం మత్తులో ఇసుక మడుగులో ఈతకు వెళ్లి నీట మునిగి వ్యక్తి మృతి చెందిన ఘటన పెద్దశంకరంపేట పట్టణ శివారులో మంగళవారం జరిగింది. పేట ఎస్సై శంకర్ తెలిపిన వివరాలు.. పట్టణంలోని ఇందిరా కాలనీకి చెందిన మహ్మద్ ఇలియాస్ (30) లారీ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఈ నెల 12న స్నేహితులు యాదగిరి, షాదూల్, సుల్తాన్‌తో కలిసి పేట శివారులోని ఇసుక మడుగు వద్ద మద్యం తాగారు. అనంతరం ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందాడు. సోమవారం రాత్రి ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు, స్నేహితులు ఇసుకమడుగులో ఎంత వెతికినా దొరకక పోవడంతో ఆచూకీ లభించలేదు. మంగళవారం ఉదయం ఈతగాళ్ల సాయంతో వెతికితే మృతదేహన్ని లభించింది.. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానాకు తరలించారు. మృతుడి తల్లి మహ్మద్ హసీనా బేగం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అల్లాదుర్గం సీఐ రేణుకారెడ్డి ఘటనా స్థలంలో వివరాలు సేకరించారు.

ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి

తిరంగా ర్యాలీలో పాల్గొన్న మెదక్ ఎంపీ రఘునందన్‌రావు

మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 13 : ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఆవిష్కరించాలని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు తెలిపారు. హర్ ఘర్ తిరంగాలో భాగంగా బీజేవైఎం ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని ప్రధాన దారుల్లో జాతీయ జెండాలను ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ప్రతి ఇంటిపై దేశభక్తిని చాటేలా జాతీయ జెండా ఎగరవేయాలని కోరారు. ర్యాలీలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు ప్రసాద్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సతీశ్, నాయకులు నందారెడ్డి, కాశీనాథ్, రాము, సత్యనారాయణ, నాగేందర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పాత సామగ్రి విక్రయానికి ఎస్‌వో యత్నం

అడ్డుకున్న స్థానికులు, అధికారులకు ఫిర్యాదు

పాత సామాగ్రిని ఆటోలో తరలించడానికి సిద్ధంగా ఉంచిన దృశ్యం

అల్లాదుర్గం, ఆగస్టు 13 : స్థానిక కేజీబీవీలో నిబంధనలకు విరుద్ధంగా పాత సామగ్రిని విక్రయించేందుకు యత్నించిన ఎస్‌వోను స్థానికులు అడ్డుకున్నారు. అధికారులకు ఫిర్యాదు చేయడంతో తన ప్రయత్నాన్ని విరమించుకున్నారు. అల్లాదుర్గంలోని కేజీబీవీలో పాత సామగ్రి, పాత పుస్తకాలు పేరుకుపోయాయి. వాటిని విక్రయించేందుకు కమిటీ తీర్మానం చేసి అధికారులకు పంపాలి. అనంతరం నిబంధనల ప్రకారం వాటిని విక్రయించాలి. ఇవన్నీ పట్టించుకోకుండా పాఠశాల ప్రిన్సిపాల్ స్రవంతి వాటిని విక్రయించేందుకు ఆటోలో తరలిస్తుండగా స్థానికులు అడ్డుకొని డీఈవోకు ఫిర్యాదు చేశారు. డీఈవో స్పందించి ఎస్‌వోకు ఫోన్ చేసి పాత సామగ్రి విక్రయించరాదని ఆదేశించారు. ఈ విషయమై స్రవంతిని వివరణ కోరగా పాత సామగ్రి పేరుకుపోవడంతో విక్రయించేందుకు యత్నించినట్లు తెలిపారు.

ఆలయంలో మంగళ గౌరీ వ్రతాలు

నిజాంపేట, ఆగస్టు13 : మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయంలో విశ్వ హిందూ పరిషత్, మాతృశక్తి అధ్వర్యంలో మంగళ గౌరి వ్రతం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వీహెచ్‌పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పావని హాజరై వ్రతం విశిష్టత, ఆచరణ వ్యవహారాలపై భక్తులకు వివరించారు. పురోహితులు రామ్మోహన్ శర్మ అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు సత్యనారయణ, మాతృశక్తి జిల్లా సంయోజక్ అధ్యక్షురాలు అనంతలక్ష్మి, మాతృశక్తి సహ సంయోజక్ చంద్రకళ, విభాగ్ సంఘటన కార్యదర్శి మల్లేశ్, సంఘటన కార్యదర్శి తిరుపతి, గ్రామస్తులు స్వామి, మల్లేశం, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో లక్ష బిల్వార్చన

పెద్దశంకరంపేట, ఆగస్టు 13 : పెద్దశంకరంపేట శివారులోని జ్యోతిర్లింగాల ఆలయంలో శ్రావణ మాసం పురస్కరించుకొని భక్తులు మంగళవారం స్వామి వారికి లక్ష బిల్వార్చన నిర్వహించారు. భక్తులు ఆలయంలో ఉదయం నుంచి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

శివ్వంపేట, ఆగస్టు 13 : అప్పుల బాధతో వ్యక్తి మృతిచెందిన ఘటన నర్సాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై లింగం తెలిపిన వివరాలు.. నర్సాపూర్ మండలంలోని బ్రాహ్మణపల్లికి చెందిన గంటా కృష్ణ (50) వ్యవసాయం చేసుకొని జీవనం గడుపుతున్నాడు. పిల్లల వివాహాలకు రూ.6లక్షల వరకు అప్పులు చేశారు. వాటిని ఎలా తీర్చాలో తెలియక ఈ నెల 11న రాత్రి 8గంటల ప్రాంతంలో వ్యవసాయ పొలం వద్ద పురుగుల మందు తాగి వచ్చి కుటుంబీకులకు తెలిపారు. వెంటనే నర్సాపూర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అక్కడి నుంచి సంగారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తరలించగా పరిస్థితి విషమించి సోమవారం మృతి చెందాడు. మృతుడి భార్య సరస్వతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం

అల్లాదుర్గం, ఆగస్టు 13 : యువతి మరణంపై అనుమానం ఉందని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు నేపథ్యంలో మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిర్వహించారు. టేక్మాల్ మండలం తంపులూర్‌కు చెందిన గోస్కి సుప్రజ (16) మెదక్ హాస్టల్‌లో ఉంటూ ఎంజేబీ కళాశాలలో ఇంటర్ చదువుతున్నది. గత జూలై 31న ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఉరి వేసుకొన్నది. అదే గ్రామానికి చెందిన పూలోబోయిన ప్రవీణ్ ప్రేమించమని వేధించడంతోనే మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడంతో మృతదేహాన్ని వెలికి తీసి అక్కడే పోస్టుమార్టం చేశారు. ఈ కేసును పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు

చిన్నశంకరంపేట, ఆగస్టు 13 : ఎరువులు, పురుగు మందులను అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఏడీఏ విజయనిర్మల హెచ్చరించారు. మంగళవారం ప్రాథమిక వ్యవసాయ కేంద్రాన్ని గవ్వలపల్లి చైరస్తాలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. ఆమె వెంట మండల వ్యవసాయ అధికారి లక్ష్మీప్రవీణ్ ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

రామాయంపేట, ఆగస్టు 13: పట్టణంలోని హరిజన కాలనీకి చెందిన బైరం పోచయ్య ఆనారోగ్యం కారణంగా పరిస్థితి విషమించి మంగళవారం మృతి చెందాడు. డాక్టర్ మోహన్ నాయక్ అంత్యక్రియల ఖర్చుల కోసం రూ.6వేల నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కుమార్, సామ్య, శ్రీనివాస్ ఉన్నారు.

పంటల వివరాలు నమోదు చేసుకోవాలి

నర్సంపల్లిలో పండ్లతోటను పరిశీలిస్తున్న డీఏవో గోవింద్

చేగుంట, ఆగస్టు 13 : రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి గోవింద్ తెలిపారు. మంగళవారం నార్సింగ్ మండల పరిధిలోని నర్సంపల్లిలో రైతులు సాగు చేసిన పండ్ల తోటలు, మొక్కజొన్న, వరి పంటల నమోదు ప్రక్రియను ఆయన పరిశీలించారు. అనంతరం వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. ఆయన ఏఈవో విజృంభణ, రైతులు ఉన్నారు.

22న తైబజార్ వేలం

మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 13 : ఈ ఏడాది సెప్టెంబర్ ఒకటి నుంచి 2025 మార్చి 31 వరకు మున్సిపల్ నిర్ణయించిన రేట్ల ప్రకారం మెదక్ తైబజార్ బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ జానకీరామ్ సాగర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న వారు వేలంలో పాల్గొనేందుకు రూ.లక్ష డీడీ రూపంలో, రూ.2లక్షలు ఆస్తి ఉన్నట్లు తహసీల్దార్ లేదా రెవెన్యూ డిపార్టుమెంట్ అధికారి నుంచి వాల్యుయేషన్ ధ్రువపత్రం అందజేయాలన్నారు. ఈ నెల 21న సాయంత్రం 5 గంటల్లోగా మున్సిపల్ కార్యాలయంలో సంబంధిత ధ్రువపత్రాలు అందజేయాలని సూచించారు. ఈ నెల 22న ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో వేలం పాట జరుగుతుందన్నారు. వేలం పూర్తి కాగానే తైబజార్ దక్కించుకున్న కాంట్రాక్టర్ వేలం పాట మొత్తంలో నాలుగో వంతు డిపాజిట్ చెల్లించాలన్నారు.

ఇంటర్ దశ విద్యార్థులకు ఎంతో కీలకం

పెద్దశంకరంపేట, ఆగస్టు 13 : ఇంటర్మీడియట్ దశ విద్యార్థులకు ఎంతో కీలకమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగత కార్యక్రమంలో మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సంపాదించాలన్నారు. అనంతరం విద్యార్థినులు ప్రదర్శించిన నృత్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అధ్యాపకులు అనంత్‌రాజ్, రాజు, శ్రీశైలం, ప్రభాకర్, అభిలాశ్ తదితరులు పాల్గొన్నారు.

సగర సంఘం ప్రధాన కార్యదర్శిగా నగేశ్

రామాయంపేట, ఆగస్టు 13 : జిల్లా కేంద్రంలో మంగళవారం సగర సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా మర్కు నగేశ్‌ను నియమించారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆయన నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నగేశ్ మాట్లాడుతూ.. సంఘం తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని తెలిపారు.

స్కూటీ ఢీ.. వృద్ధులకు గాయాలు

కొల్చారం, ఆగస్టు 13 : స్కూటీ ఢీకొన్న ఘటనలో ఇద్దరు వృద్ధులు తీవ్రంగా గాయపడిన ఘటన మండల కేంద్రంలో మంగళవారం జరిగింది. అప్పాజిపల్లికి చెందిన రాజబోయిన యోగయ్య పక్షవాతంతో ఉన్న శంకరమ్మను కొల్చారంలోని ప్రభుత్వ దవాఖానకు వీల్‌చైర్‌పై వెళ్తుండగా కౌడిపల్లి నుంచి స్కూటీపై వచ్చిన వ్యక్తి ఢీకొట్టాడు. దీంతో ఇద్దరికి తీవ్ర గాయాలు కావడంతో ఎస్సై గౌస్ వారిని 108 అంబులెన్స్‌లో ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

పల్లెలు పరిశుభ్రంగా ఉండాలి

చిన్నశంకరంపేట, ఆగస్టు 13 : గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపడుతూ శుభ్రంగా ఉంచాలని ఎంపీడీవో దామోదర్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. చిన్నశంకరంపేటలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీవో గిరిజారాణి, ఏపీవో లక్ష్మీనారాయణ, మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

రాజీయే రాజమార్గం

మెదక్ అర్బన్, ఆగస్టు 13 : రాజీయే రాజమార్గమని జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్ పర్సన్ లక్ష్మీశారద తెలిపారు. మంగళవారం జిల్లా కోర్టు సముదాయంలో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా రామాయంపేట మండలం దామర చెరువు గ్రామంలో ఎకరా భూమికి సంబంధించి ఇరు పక్షాల వారిని రాజీ కుదిర్చారు. కార్యక్రమంలో న్యాయవాదులు జీవన్‌రావు, సుభాష్‌చంద్రగౌడ్, రవీందర్, కిరణ్‌రాజ్, బెంచ్ మెంబర్ దుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.